# బహుళార్ధ సాధక ప్రయోజనాలు చేకూర్చేదే ఈమూ పక్షి

ఈ రోజుల్లో యావత్ ప్రపంచంలోనూ అతివేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారం ఈమూ పెంపకం. చైనా, మలేషియా, థాయ్‌ల్యాండ్, ఇండోనేషియా, భారతదేశంలలో ఈ వ్యాపారం ప్రవేశించకముందే అమెరికా, యూరోప్ దేశాలలో ఆస్ట్రేలియా నుండి ప్రాకిన ప్రసిద్ధ వ్యాపారం ఈమూ పెంపకం. ఈమూ పక్షులకు బదులుగా ఏ పక్షిజాతి పెంపకం లాభాలలో సరిసమానం కాకపోవడం వలన ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాపారం ప్రాధాన్యతను సంతరించుకుంది.



**మాంసం :-** భారతదేశంలో కూడా జనాభా పెరుగుదలతో పాటు పౌష్టికాహార అవసరాలను తీర్చవలసిన ఆవశ్యకత అత్యధికంగా ఉంది. 98శాతం క్రొవ్వులేని ఈము పక్షి మాంసం మెత్తని, ఎర్రని, కొలస్ట్రాల్‌లేని అధికంగా ఇనుప ఖనిజ లవణాలను కలిగిన ఏకైక ఆహారం మన అవసరాలను తీర్చే పూర్తి ఆరోగ్యకరమైన ఏకైక మాంసాహారం ఈమూ పక్షిమాంసం.

తేలికగా జీర్ణమయ్యే కేవలం ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని తీసుకోవలనుకునే ఆరోగ్య పరిరక్షణ మాత్రమే దృష్టిగా కల్గిన మాంసాహారులకు ఉన్నతమైన న్యూట్రిషన్ విలువలు కల అసమానమైన మాంసం ఈము పక్షిదిమాత్రమే.

వేల సంవత్సరాలుగా ఎర్రని మాంసాన్ని ఆస్ట్రేలియావాసులు భుజిస్తున్నారు. నేటి ప్రజలు రుచులనే కాక ఆరోగ్యకరమైన మాంసాహారాన్ని కోరుతున్నారు. ఈనాడు పెరుగుతున్న అమ్మాకాలలో తక్కువ క్రొవ్వుతో ఎక్కువ న్యూట్రీషను విలువలు కల్గినది ఈమూ మాంసం మాత్రమే. సన్నని బీఫ్‌తో సమానమైన పీచు పదార్థం రుచి శక్తిని కల్గినది ఈ మాంసం మాత్రమే. ఇందులోని మెత్తని పీచు పదార్థాలవలన వివిధ రకాల వంటకాలు దీనితో తయారు చేయవచ్చును. తేలికగా పెనం మీద వేపుడు కాగల మాంసం ఇది.

అమెరికా హృద్రోగనిపుణుల సంఘం ఇతర మాంసాలకు సరయిన ప్రత్యామ్నాయ మాంసం ఇది అని అంగీకరించారు. ఇతర గ్రామీణ కోడి పిల్లల మాంసాల ప్రొటీనుల కంటే ఇది మేలైనదని నిర్ధారించారు. యు.ఎస్.డి.ఏ. ప్రకారం 15,20 రాంకులు ఇది మంచిదిగా నిశ్చయించారు. స్వచ్ఛమైన వాతావరణం కల్గి హార్మోనులు స్థిరాయిడ్లు యాంటి బయాటిక్స్ లేని మాంసం దీనిది కావడం వలన మన ప్రతి పైసా పెట్టుబడి కూడా సాధుమార్గంలోని పెట్టుబడి అనేది నిజం. ఆకలిని తీర్చే రుచిగల మాంసం ఇది.

**నూనె :-** ఈ పక్షినుండి లభించే నూనె సౌందర్యవర్ధకమే కాక ఔషధ విలువలను కల్గి మందుల తయారీలో మంచి గిరాకీకలది కావడం ఈ ఈమూ నూనె కున్న ప్రత్యేకత. ఈ నూనె చర్మవ్యాధులు కీళ్ళ నొప్పులు తీర్చడం, ఎముకలకు బలం కూర్చడం, కాలిన గాయాలు మాన్పడంలో ప్రత్యేక విలువలను కల్గి ఉంది. ఈ నూనె కాలిన గాయాలు కత్తిగాట్లు, పుళ్ళు వంటి బాధలకు అమోఘంగా పనిచేసే ఏకైక ఔషధం.




దీనిని వాడినప్పుడు, ఇది గాయపు చర్మభాగానికి లోపలికి అతి తేలికగా ఇంకిపోయే సహజగుణం కలదికావడం విశేషం. మంట దురద పుట్టించని నూనె. చర్మానికి కావలసిన అన్ని పోషక పదార్థాలు అందించే ప్రత్యేకత ఈమూ నూనెకే ఉంది. దీనివలన పొక్కులు రావు. శరీరానికి కావలసినంత మాత్రమే క్రొవ్వును కల్గినది. ఈ నూనె చర్మపు కణాల ఆరోగ్యకరమైన వృద్ధికోసం లోపలికి చొచ్చుకుపోతుంది. చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది జిడ్డు గ్రీజు లక్షణాలు లేవు. చర్మపు దురదలు మంటలు ఎముకల నొప్పులు తగ్గించడం, ఈమూ పక్షినూనెకు ఉన్న ప్రత్యేక ఔషధ గుణాలు. చర్మానికి ఉన్న, స్వేద రంధ్రాలను కప్పివేయక వాని రంధ్రముఖాలను తెరచి ఉంచే గుణం ఈమూ నూనెకు మాత్రమే ఉంది. చర్మ రంధ్రాలగుండా పొందే ఆక్సిజన్‌ను పొందుతూనే ఈ నూనె సహాయంతో చర్మపు గాయాలు నయం చేయగల శక్తి ఈ నూనెకే ఉంది.



**చర్మం :-** ఈ ఈమూ చర్మం అంతర్జాతీయ వ్యాపారంలో అత్యధిక విలువలను సంతరించుకున్న ఏకైక ప్రాణి చర్మం. వివిధ రంగుల ముద్రణరంగం, పర్సులతయారీ, చలినుండి రక్షించే దుస్తులు వంటి వ్యాపారాల్లో అధికంగా ఉపయోగపడే చర్మం ఈమూ పక్షిది. ప్రాకృతిక సౌందర్యం కల్గిన పూర్తి ఉపయోగకరమైన మెత్తని చర్మం దీనిది. ఏ రంగు 'డై' (ముద్రణ) వేసినా నిలుపుకోవడం దీని ప్రత్యేకత. ఫ్యాషను వ్యాపార రంగంలో ఉపయోగించే నాటక రంగ దుస్తులు వస్తువుల తయారీలో ఉపయోగిస్తున్నారు. ఫ్యాషన్ బ్యాగులు, గోడ అలంకారాలు చేతి సంచులు, జుట్టు విగ్గులు, ఆభరణాలు నిలవ ఉంచే పెట్టెల తయారీకి ఈ చర్మం బాగా ఉపయోగిస్తుంది.



**ఈకలు :-** ఈమూ పక్షి ఈకలకున్న చిరు ఈకల పోగుల చివరి భాగాలు అంకుశంలాగా వెనుతిరిగి ఉండడం ప్రపంచ జీవశాస్త్రం లోనే ఒక విశేషం. అత్యుత్తమ సౌందర్య వివర్ధక దుస్తులలోనూ, టోపీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు శుభ్రపరిచే కుచ్చులలోనూ, వివిధ విధాలుగా ఉపయోగపడడం వలననూ ఈమూ పక్షి ఈకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యాన్ని కల్గి ఉన్నాయి.

ఈమూ పక్షిఈకలు చాలా విధాలుగా సున్నిత వస్తు నిర్మాణం లోనూ, విలువైన వస్తువులలోని దుమ్ము తుడిచే కుచ్చులుగానూ, మాస్కులుగానూ, దుస్తులు చివరిభాగంలో సున్నితమైన అందాలు నింపడానికి ఉపయోగిస్తారు.



**ఈము గోళ్ళు :-** ఈము పక్షిగోళ్ళు పదును చేసి ఆడవారి అందాలు పెంచే ఆభరణాల్లో ఉపయోగించే వైశిష్ట్యాన్ని కలిగి ఉండడం వలన విలువైనవిగా పరిగణించబడుతున్నాయి.



**ఈము గుడ్లు :-** ఈమూ పక్షిగుడ్లు ఒకొక్కటి సుమారు 500 నుండి 800 గ్రాముల బరువు ఉంటుంది దీని పొడవు వెడల్పులు సామాన్యంగా 130-87 మిల్లీమీటర్లు ఉంటుంది. ఇది దట్టమైన ఆకుపచ్చ రంగులో ఉంటుంది. పిల్లలు కాని కొన్ని గుడ్లు, ఇంటి అలంకారానికి ఉపయోగించే బొమ్మలుగా చేసి ఆకర్షణీయంగా వినియోగిస్తారు.

ఈ వ్యాపారం లాభసాటిది కావడానికి ప్రధానకారణాలు మన ప్రజలు-పోషకాహారాన్ని భర్తీ చేయడం, ఔషధ విలువలు కల్గిన నూనె దొరకడం, బహుళ ప్రయోజనకరమైన చర్మం ఈమూద్వారా లభించడమే ఈ వ్యాపారం అభివృద్ధికి తెచ్చుకోగలిగిన అనుకూలతను కల్గి ఉండడం మనకు సాధ్యం అవుతుంది.